


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 13, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-




# వాత్సల్యతో కోట్లు...

- రూ.5వేలు పెడితే 65కోట్లు మీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు
- 'ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని' అమల్లోకి
- 0-17 ఏళ్లలోపు పిల్లల పేరిట ఖాతా తెరవాలి
- కనీసం రూ.1000తో ఖాతా తెరవవచ్చు.
- ఎన్‌పీఎస్ ఫండ్ నుంచి ఒకేసారి 60శాతం వరకు విత్ డ్రా



**అక్షరవిజేత,హైదరాబాద్ :**

చిన్నారులకు బంగారు భవిష్యత్తు అందించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పిఎస్ వాత్సల్య యోజనను ప్రారంభించారు. ఎన్‌పిఎస్ వాత్సల్య స్కీమ్‌కు సబ్‌స్క్రయిబ్ చేసుకోవడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఎన్‌పిఎస్ వాత్సల్య అనేది తల్లిదండ్రులు తమ పిల్లల కోసం -మిగతా2లో



## పాలకుడే పాపం చేస్తే....
# రాష్ట్రానికి అరిష్టం

- మాజీ మంత్రి హరీష్ రావు
- మాట తప్పిన రేవంత్ రెడ్డికి భయం లేదు
- ఆరుగ్యారెంటీలు,420హామీలు
- వేములవాడ రాజన్న దర్శనం హరీష్ రావు

**అక్షరవిజేత, వేములవాడ**

వేములవాడ సిఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం రాష్ట్ర ప్రజలకు శాపం కావద్దని వేములాడ రాజన్నను మొక్కుకున్నా.. జ్ఞానోదయం చేయాలని వేడుకున్నా అంటూ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.ఆయన నేడు వేములవాడ రాజన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఎంతో భక్తితో ప్రజలు రాజరాజేశ్వర స్వామిని కొలుస్తారు. కోరిన మొక్కులు చెల్లిస్తారన్నారు.పంద్రాగస్టు వరకు రుణమాఫీ చేస్తా -మిగతా2లో

## బామ్మార్దికి అమృత్..
# అల్లుడికి కొడంగల్

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



- రేవంత్ రెడ్డి ఆర్ఆర్ టాక్స్ వసూలు
- అమృత్2 పథకంలో పెద్దయెత్తున అవినీతి
- 8,888 కోట్ల పనులపై విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్

**అక్షరవిజేత,న్యూఢిల్లీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావ మరిది కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీలో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆర్ఆర్(రాహుల్-రేవంత్) టాక్స్ వసూలు చేస్తున్నారని స్వయంగా చెప్పిన ప్రధాని మోదీ.. అక్రమ వసూళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని ప్రశ్నించారు.రేవంత్ తన బామ్మర్దికి అమృతం పంచారని..శోధా కంపెనీకి అమృత్‌ను కట్టబెట్టారన్నారు.రేవంత్ రెడ్డికి బామ్మర్ది కావడమే సృజన్ రెడ్డి అర్హత అన్నారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ డబ్బులకు రాష్ట్రం టెండర్లు పిలిచిందని, అయితే ఆ వివరాలు ఎక్కడా లేవు అని నిప్పులు చెరిగారు. -2లో



# ఆర్జీవీకోసం వేట

**అక్షరవిజేత,హైదరాబాద్ :**

వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు అయ్యింది. గత ఐదేళ్లలో ఆర్జీవి టిడిపి, జనసేనకు వ్యతిరేకంగా చాలా రకాలుగా పోస్టులు పెట్టారు. అందులో అత్యంత వివాదాస్పదం అయినవి కూడా ఉన్నాయి. ఈ తరుణంలో ప్రకాశం జిల్లాలో రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు కావడం విశేషం.ఏపీలో మరో రాజకీయ పరిణామం. ఇప్పటికే వైసీపీ హయాంలో విచ్చలవిడిగా రెచ్చిపోయిన సోషల్ మీడియా ప్రతినిధులపై కేసులు నమోదు అవుతున్నాయి. కొందరి అరెస్టులు కూడా జరుగుతున్నాయి. గతంలో ఇష్టం వచ్చినట్టు పోస్టులు, వీడియోలు పెట్టిన వారిపై చాలా పోలీస్ స్టేషన్లలో తాజాగా కేసులు నమోదవుతున్నాయి.ఈ ఫిర్యాదులు ఆధారంగా వైసీపీ సానుభూతిపరులుగా ఉన్న సోషల్ మీడియా యాక్టివిటీలపై చర్యలకు దిగుతున్నారు పోలీసులు.కడప జిల్లాలోఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి, వర్రా రవీందర్ రెడ్డి, అర్జున్ రెడ్డి ల పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది.మరోవైపు పలువురు -మిగతా2లో

## త్వరలో...లక్ష్మీపురం మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుత..

-2లో

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండ సురేఖ**



## అన్నివర్గాలకు..
# రేవంత్ వెన్నుపోటు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- అబద్ధాల పాలనప్రజల నయవంచన
- ఇదీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు
- ముంబయిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



**అక్షరవిజేత,ముంబాయి :**

తెలంగాణలో ఏడాదిగా ప్రభుత్వం నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలతో నిత్యం ప్రజలను మోసం చేస్తోందని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ముంబయిలో ఎన్నికల ప్రచారం సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల -మిగతా2లో

# వాత్సల్యతో కోట్లు...

చిన్నప్పటి నుండి పెట్టుబడి పెట్టే పథకం. ఇక్కడ దీర్ఘకాలంలో మంచి రాబడి వస్తుంది. కాంపౌండింగ్ ఎఫెక్ట్ అంటే చక్రవడ్డీ కారణంగా పెట్టుబడిపై బహుళ రాబడి లభిస్తుంది. ఇందులో ఇన్వెస్ట్ చేసిన తర్వాత.. రిటైర్మెంట్ తర్వాత.. ఎన్ పీఎస్ ఫండ్ నుంచి ఒకేసారి 60 శాతం వరకు విత్ డ్రా చేసుకోవచ్చు. మిగిలిన 40 శాతం మొత్తాన్ని యాన్యుటీ స్కీమ్‌లలో కొనుగోలు చేయాలి. దీంతో పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా పెన్షన్ రూపంలో డబ్బులు పొందవచ్చు.తల్లిదండ్రులు లేదా సంరక్షకులు 18 ఏళ్లలోపు పిల్లల పేరిట ఈ వాత్సల్య ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ. 1000తో ఖాతా తెరవవచ్చు. గరిష్ట పరిమితి లేదు. ప్రధాన బ్యాంకులు, పోస్టాఫీసులు, పెన్షన్ ఫండ్‌లు లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ ఇ-ఎన్‌పిఎస్‌లలో ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. సంరక్షకుడు లేదా తల్లిదండ్రుల గుర్తింపు, చిరునామా రుజువు అవసరం. మైనర్ పుట్టిన తేదీ రుజువు అవసరం.ఇది అకౌంట్ ఓపెన్ చేసినప్పుడు ఎన్‌పీఎస్ వాత్సల్యగా ఉంటుంది. అదే పిల్లలు మేజర్లుగా మారిన తర్వాత.. సాధారణ ఎన్ పీఎస్ ఖాతాగా కొనసాగుతుంది. ఆ తర్వాత కూడా ఈ ఖాతాను కొనసాగించవచ్చు. పదవీ విరమణ వయస్సు వరకు ఇందులో పెట్టుబడి పెట్టడం వల్ల దీర్ఘకాలంలో మంచి ఆదాయం వస్తుంది. ఇది చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. దేశంలోని ప్రజలందరికీ సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 2004లో ఎన్‌పీఎస్ పథకాన్ని ప్రారంభించగా.. ఇక్కడ మంచి పన్ను ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో గరిష్ట పెట్టుబడి రూ.2లక్షల వరకు పన్ను తగ్గించవచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడి పథకంగా బాగా ప్రాచుర్యం పొందిన ఈ పథకం ఇప్పుడు విస్తరించి చిన్న పిల్లలకు కూడా అందుబాటులోకి వచ్చింది.రూ.5 వేలు పెడితే 65 కోట్లుమీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉండేలా కేంద్ర ప్రభుత్వం 'ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని' అమల్లోకి తెచ్చింది. 0-17 ఏళ్లలోపు పిల్లల పేరిట ఖాతా తెరవాలి. మీ పిల్లలకు ప్రతి నెలా రూ.5 వేలు పొదుపు చేస్తే సరిపోతుంది. బిడ్డకు 18 ఏళ్లు వచ్చినప్పుడు, వారు ఏటా 12శాతం రాబడితో రూ.40 లక్షలు అందుకుంటారు. మీరు 60 సంవత్సరాల వరకు పొదుపు చేస్తే రూ. 64.5 కోట్లు పొందవచ్చు.

> చిన్న వయస్సు నుండే ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు.
> ఇందులో మీరు చక్రవడ్డీ ప్రయోజనాన్ని పొందవచ్చు. అంటే.. ఏటా సంపద పెరుగుతూ ఉంటుంది.
> మీరు మైనర్‌గా ఉన్నప్పుడే ఈ వాత్సల్య పథకాన్ని ప్రారంభించడం ద్వారా పదవీ విరమణ నాటికి భారీ మొత్తంలో నిధులు పోగుపడతాయని చెప్పవచ్చు.
> చిన్న పిల్లలు పొదుపు చేయడం అలవాటు చేసుకోవచ్చు.

## పాలకుడే పాపం చేస్తే....

# రాష్ట్రానికి అరిష్టం

అని సిఎం రేవంత్ రెడ్డి రాజన్న మీద ఒట్టు వేసి మాట తప్పారని ఫైర్ అయ్యారు.పాలకుడే పాపం చేస్తే రాష్ట్రానికి అరిష్టమవుతుంది, ప్రజలకు శాపమవుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు.మద్దతు ధర రాక దళారులకు పంట అమ్ముతున్నారని పౌరసరఫరాల మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు.. బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందని పేర్కొన్నారు.వడ్లకు బోనస్ ఇచ్చాం అని మహారాష్ట్ర ఎన్నికలలో ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. రైతుబంధు ఎగ్గొట్టిండు, యాసంగి పంటకు అయినా ఇచ్చేలా చూడు అని దేవుణ్ణి కోరుకున్నా అన్నారు.దేవుళ్ల మీద ఒట్లు పెట్టిన మాట తప్పిన రేవంత్ రెడ్డికి భయం లేదు, భక్తి లేదు అన్న అనుమానం వస్తున్నదని ఫైర్ అయ్యారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అన్నారు మాట తప్పారని రూ.2 లక్షలకు పైన ఉన్న వాళ్ళు ఎందుకు డబ్బులు కట్టాలని రేవంత్‌ను ప్రశ్నించారు హరీశ్ రావు.

# ఆర్జీవీకోసం వేట

యూట్యూబర్లు సైతం అరెస్టయ్యారు. ఈ క్రమంలో టాలీవుడ్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మపై సైతం నమోదు కావడం విశేషం. రాంగోపాల్ వర్మ జగన్ తో పాటు వైసీపీకి అనుకూలంగా వ్యవహరించేవారు. గత ఐదేళ్ల కాలంలో చాలా రకాల సినిమాలు వైసీపీకి అనుకూలంగా తీశారు. కమ్మ రాజ్యంలో కడప రెడ్లు, వ్యూహం, ప్రతి వ్యూహం అంటూ చాలా రకాల చిత్రాలను తీసిన సంగతి తెలిసిందే. అటు సోషల్ మీడియా వేదికగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లపై సైతం విరుచుకుపడేవారు. అయితే ఇప్పుడు ఆ కామెంట్స్ పుణ్యమా అని రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు కావడం విశేషం.వైసీపీ అధినేత జగన్ రాజకీయ నేపథ్యాన్ని వ్యూహం, సిద్ధం పేరుతో సినిమాలను రాంగోపాల్ వర్మ తీసిన సంగతి తెలిసిందే. అప్పట్లో న్యాయ చిక్కులు రావడంతో ఈ సినిమా విడుదలలో ఆలస్యం జరిగింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాంగోపాల్ వర్మ జగన్ కు చాలా దగ్గరయ్యారు. ఈ క్రమంలోనే వైసీపీకి అనుకూలంగా, జగన్ కు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారు. అదే క్రమంలో చంద్రబాబు, పవన్ లపై అనుచిత వ్యాఖ్యలు కూడా చేసేవారు. అప్పట్లో జన సైనికులకు సైతం వ్యతిరేకంగా కామెంట్స్ రాంగోపాల్ వర్మ నుంచి వచ్చేవి. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రామ్ గోపాల్ వర్మ సైలెంట్ అయ్యారు. ఇటీవల వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులు అరెస్టులు కొనసాగుతున్న తరుణంలో.. రాంగోపాల్ వర్మ పరిస్థితి ఏంటి అన్నది చర్చకు దారితీసింది.అయితే ఈరోజు అనూహ్యంగా ప్రకాశం జిల్లాలో రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు అయింది. ఓ ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వ్యూహం సినిమా ప్రమోషన్ లో భాగంగా రామ్ గోపాల్ వర్మ కొన్ని వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్, బ్రాహ్మణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వర్మ అప్పట్లో ఒక పోస్ట్ పెట్టారు. దీనిపై ప్రకాశం జిల్లామద్దిపాడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు రామ్ గోపాల్ వర్మపై. ఇప్పటివరకు వైసీపీ సామాన్య సోషల్ మీడియా ప్రతినిధులను టార్గెట్ చేశారు. ఇప్పుడు ఏకంగా సెలబ్రిటీలు గా ఉన్న రామ్ గోపాల్ వర్మ లాంటి వారిపై పడడంతో.. ప్రభుత్వం ఎంత సీరియస్ గా ఉందో అర్థం అవుతోంది. వేట మొదలు పెట్టినట్లు అయ్యింది.

# త్వరలో...లక్ష్మీపురం మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుత..



**అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్**

మంగళవారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ, సంబంధిత శాఖల అధికారు లతో కలసి వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ లను పరిశీలించి, రైతులు, వ్యాపారులు, విక్రయదారులతో కలియతిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చారు.

లక్ష్మీపురం లో 24 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో మంత్రి పరిశీలించి, అదేవిధంగా ఆధునిక విధానాలు హంగులతో నిర్మిస్తున్న వరంగల్ టి జి ఆర్ టి సి బస్ స్టేషన్ పనులను పరిశీలించి, పురోగతిని అధికారులు అడిగి తెలుసుకోని ఆయా పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# బామ్మార్ధికి అమృత్.. అల్లుడికి కొడంగల్...



అమృత్ స్కీం టెండర్లలో రేవంత్ బావమరిది సృజన్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వేల కోట్ల రూపాయల టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని ఆధారాలతో సహా బయటపెడితే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తున్నది? నిలదీశారు.దీనిపై విచారణ జరపడం బీజేపీకి లిట్మస్ టెస్ట్ వంటిదన్నారు. అమృత్ 2 పథకంలో భాగంగా పెద్దయెత్తున అవినీతి జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. 8,888 కోట్ల పనులపై విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తన బావమరిదికి చెందిన కంపెనీకి పెద్దయెత్తున టెండర్లను అప్పగించారన్నారు. 11,307 పనులను అప్పగించారని కేటీఆర్ అన్నారు.

ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధనను

ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధనను రేవంత్ రెడ్డి ఉల్లంఘించారని కేటీఆర్ ఆరోపించారు. అమృత్ పథకంలో భాగంగా జరిగిన అవినీతిపై విచారణ జరపాలని తాము కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని కేటీఆర్ తెలిపారు. అమత్ 2.0 పనుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అప్పగించిన పనులపై జరిగిన అవినీతిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లలో అవినితి స్పష్టంగా కనిపిస్తుందన్న కేటీఆర్ సంక్షేమ పథకాలకు మాత్రం డబ్బులు లేవని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి తమ పదవులు వదులుకోవాల్సిందేనని కేటీఆర్ అన్నారు

**బామ్మార్ధికి అమృత్.. అల్లుడికి కొడంగల్**

ముఖ్యమంత్రి బామ్మర్దిని అధికారులు కాపాడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి బామ్మర్దికి అమృతం పంచి.. కొడంగల్ వాసులకు ఫార్మా పేరుతో విషం పంచుతున్నారని ఫైర్ అయ్యారు. అల్లుడు కోసం కొడంగల్ ను బలి పెడుతున్నార న్నారు. ప్రజల తిరుగుబాటు మొదల యిందని బాంబ్ పేల్చారు కేటీఆర్. తెలంగా ణ లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల కోసం తెలంగాణ సర్కార్ 300 కోట్ల రూపాయల తో యాడ్స్ ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి మహిళలను కలవాలని వాస్తవాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. మహారాష్ట్రలో చేస్తున్న తెలంగాణ ప్రచారంలో అన్ని అబద్దాలే అని ఆగ్రహించారు.

# అన్నివర్గాలకు.. రేవంత్ వెన్నుపోటు

ప్రచారానికి వచ్చి అబద్ధాలను చెప్పారన్నారు.ఆరు గ్యారెంటీలు, 420 సబ్ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ తర్వాత ఎలా మోసం చేస్తోందో.. మహారాష్ట్ర ప్రజలకు వివరించేందుకు.. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మీ ముందుకు వచ్చానని అన్నారు. ఇచ్చిన హామీల్లో 99% ఇంకా ప్రారంభంకాలేదని చెప్పారు.

**అన్ని వర్గాలకు వెన్నుపోటు**

రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని కిషన్‌రెడ్డి చెప్పారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ జోడీ.. తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో.. అదే తరహాలో మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఎవరూ నమ్మొద్దని చెప్పారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు.. కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని, తెలంగానలో ఆర్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజల నడ్డీ విరుస్తున్నాయన్నారు. తెలంగాణలో పూర్తిగా అధికార దుర్వినియోగం జరుగుతోందని చెప్పారు.తెలంగాణలో గెలిచిన తర్వాత దేశంలో ఏ ఎన్నికలు జరిగినా.. తెలంగాణ సర్కారు నుంచి డబ్బులు తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చుపెడుతున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని భావిస్తే.. రాహుల్ గాంధీకి సవాల్ చేస్తున్నా.. ముంబై ప్రెస్ క్లబ్ లో చర్చకు సిద్ధమా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

# రెక్కాడితే...కానీ డొక్కాడని ప్రజలు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

- పంతాలకు పోవద్దు
- ప్రజల భూములు కాకుండా ఇండస్ట్రీ పెట్టండి
- కలెక్టర్‌పై దాడి జరుగుతున్నప్పుడు పోలీసు బృందాలు ఎక్కడ...?
- సీఎం సొంత నియోజకవర్గంలో జరగడం బాధాకరం
- అధికారులపై దాడి చేయడం పొరపాటు
- సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి
- ఎంపీలు డీకే అరుణ, కొండ విశ్వేశ్వర్ రెడ్డి

సోమవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం నాగచర్ల లో వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఎంపీ డీకే అరుణ ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులలో ఉన్న అధికారులపై దాడి చేయడం సరైన విధానం కాదని ఖండించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు సమస్యను శాంతియుతంగా పరిష్కరించు కోవాలన్నారు. అధికారులపై దాడులు జరగకుండా ఉండవలసింది అన్నారు. ఫార్మా కంపెనీ కోసం ఫస్ట్ పేస్ కింద 1500 ఎకరాలు భూసేకరణ చేస్తున్న సందర్భంలో రైతులు మా భూములు పోతాయేమో అనే భయంతో దాడి చేసి ఉండవచ్చు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఫార్మా కంపెనీ కాకుండా ఏ ఇతర కంపెనీలు పెట్టుకున్న ప్రజల భూములు కాకుండా, రైతుల భూములకు ఇబ్బంది కలగకుండా భూ సేకరణ చేసుకోవాల న్నారు. రెక్కడి తే కాని డొక్కాడని రైతులు వారి భూములు పోతాయేమో అని ఈ దాడులు చేసి ఉండవచ్చు అన్నారు. పంతా లకు పోయి పేద రైతులను ఇబ్బంది పెట్టకూడదన్నారు. ప్రజల భూముల్లో ఫార్మా కంపెనీ కాకుండా ఇతర భూములను ఎంచుకోవాలన్నారు. కలెక్టర్ మీద దాడి జరుగుతున్న బందోబస్తు ఏమైందని ప్రశ్నించారు. వాస్తవానికి గ్రామస్తులకు కలెక్టర్ ఎవరో కూడా తెలియకుండానే ఈ సంఘటన జరిగిందన్నారు. ఏదేమైనా అధికారులపై దాడి చేయడం పొరపాటని ఖండించారు. సీఎం సొంత నియోజకవర్గం లోనే ప్రజలు ఫార్మా కంపెనీ వద్దని ఆవేదన తెలుపుతున్న రైతుల ఆవేదనను గమనించ కపోవడం ప్రభుత్వం యొక్క పొరపాటన్నరు. అసలు ఈ సంఘటన జరగడానికి గల బాధ్యులు ఎవరు అనే నిజ నిర్ధారణ చేసుకోవలసిందన్నారు. ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దాడి చేయరు కానీ నిజమైన దోషులను శిక్షించేందుకు విచారణ చేపట్టి నిజమైన దోషులకు శిక్ష విధించి గ్రామంలో ఉన్న రైతులకు హాని తలపెట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం.

**అక్షరవిజేత,మానకొండూర్:**



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ రవి (45) అనే వ్యక్తి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు దేవంపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ లక్ష్మయ్యకు రవి(45) హరిష్ (28)అనే ఇద్దరు కుమారులు ఉండగా పెద్దకుమారుడు రవి గ్రామ పంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్నాడు గత మూడు నెలల క్రితం లక్ష్మయ్య మృతి చెందడంతో అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు మొదలయ్యాయి కాగా రవి తమ్ముడు హరీష్ తన తల్లితో కలిసి తనకు రావాల్సిన భూమిని అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిసి గత కొద్ది రోజుల క్రితం స్థానిక తహసీల్దార్ కు రవి ఫిర్యాదు చేశాడు మంగళవారం సోదరుడు తల్లి ఇద్దరు భూమిని అమ్మడానికి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలుసుకున్న రవి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి తనకు రావాల్సిన భూమిని అమ్మకుండా తనకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తంచేస్తూ వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగడంతో గమనించిన కార్యాలయ సిబ్బంది స్థానికులు 108 వాహనం ద్వారా రవిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా

# అధికారులు నిస్వార్థపరంగా పనిచేయాలి





- ఉజ్వల పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పనులు చేపట్టాలి
- బోర్లు వేసి మూసివేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం
- ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేద్దాం
- దిశా చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేసి వికారాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని దిశ చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ కొండ విశ్వేశ్వర్ అధ్యక్షతన జరిగింది. దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, చేవెళ్ల, తాండూర్ శాసన సభ్యులు కాలే యాదయ్య, మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు నిశ్వర్ధపరంగా పనిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను 3 మాసాలకు సమీక్షించుకోవలసిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛ భారత్ కింద బాత్ రూమ్ లకు ప్రాధాన్యత కల్పిస్తూ కొత్త వాటికి ప్రతిపాదనలు ఇవ్వకుండా మరమ్మతులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. ఉజ్వల పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిల్లోని పనులు చేపట్టాలని సూచించారు. పర్యాటక కేంద్ర అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఇందులో భాగంగా అమృత్ పథకం కింద రైల్వే స్టేషన్ కు సంబంధించిన పనులకు కొంత నిదులను కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చైర్మన్ సూచించారు.

కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలకు మంజూరు చేసిన నిధుల వివరాలు అదేవిధంగా ప్రతి బ్యాంక్ కు నిర్దేశించిన లక్ష్యాల వివరాలతో దిశ సమావేశానికి అధికారులు హాజరు కావాలని చైర్మన్ ఆదేశించారు. బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. బోర్లు వేసి వాటిని మూసివేయక పోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిని అరికట్టేందుకు నీరు పడకుండడంతో వదిలివేసిన బోర్లను వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ కింద నిర్మాణాలు చేపట్టిన మరుగు దొడ్ల నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ లను వివరాలు అడిగి తెలుకున్నారు. అంగన్వాడీ కిపక్కా భవనాలు వుండేలా చర్యలు తీసుకోవాలని దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్వాడీ భవనాలు పూర్తి చేయాలని ఆమె తెలిపారు. పోషణ అభియాన్ కింద అంగన్వాడీలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక ఆహారంతో పాటు బాలామృతాని అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో భాగంగా పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఉపాధి హామీ, విద్యుత్ , మిషన్ భగీరథ, జాతీయ రహదారులు, భూగర్భ జలాలు తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, నామినేటెడ్ సభ్యులు వడ్ల నందు, రాజశేఖర్, జానకిరామ్, లలిత, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, విక్రమ సింహ్మా రెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు కోసమే సర్వే



- వివరాల సమర్పించడం ఐచ్ఛికమే.
- సర్వేకు ప్రజలు సహకరిస్తున్నారు.
- సందేహాలను నివృత్తికి హెల్ప్ డెస్క్.
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**అక్షరవిజేత,కరీంనగర్:**

రాబోయే రోజుల్లో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు యజమానికి ఇష్టమైతేనే వివిధ డాక్యుమెంట్ల వివరాలు సమర్పించాలని సర్వేకు ప్రజలంతా సహకరిస్తున్నారని అన్నారు.

కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ నుండి అయిదుగురు మాస్టర్ ట్రైనర్లు రాష్ట్ర స్థాయిలో సర్వేపై శిక్షణ పొందారని తెలిపారు 2011 సర్వే ఆధారంగా జిల్లాలో 1958 ఎన్యుమరేటర్ వ్లాగ్స్ ఉన్నాయని అన్నారు ఒక్కొక్క వ్లాగ్ లో 150 ఇండ్లు ఉంటాయన్నారు జనాభా పెరిగినందున ప్రస్తుతం 730 కొత్త ఈవిలు గుర్తించామని అందువల్ల ఈవిల సంఖ్య సుమారు 2700కు చేరిందన్నారు 175 ఇండ్లకు ఒక ఈవిగా జాబితా తయారు చేశామన్నారు సుమారు 3లక్షల 30వేల ఇండ్లు సర్వే చేయబోతున్నట్లు తెలిపారు ఒక్కో ఈవికి ఒక్కొక్క ఎన్యుమరేటర్ చొప్పున మొత్తం 2700 ఎన్యుమరైటర్లను కేటాయించినట్లు తెలిపారు పది మంది ఈవీలకు ఒక సూపర్వైజర్ పనిచేస్తారని అన్నారు వీరి పైన మండల నోడల్ అధికారి ఇన్చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు అంగన్వాడి టీచర్లు ప్రాథమిక పాఠశాల టీచర్లు ఆర్పీలు పంచాయతీ సెక్రటరీలు జూనియర్ అసిస్టెంట్లు సహా ఇతర ఉద్యోగులు ఈ సర్వేలో ఎన్యుమరేటర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను గుర్తించి తొమ్మిదో తేదీ నుండి సర్వే చేస్తున్నట్లు చెప్పారు 11వ తేదీ సాయంత్రం నాటికి 18% ఇండ్ల సర్వే అనగా సుమారు 60 వేల 400 ఇండ్లు పూర్తయ్యాయని అన్నారు జిల్లా స్థాయిలో జిల్లా ప్లానింగ్ రెవిన్యూ పంచాయతీ అధికారులు సర్వే విధులను కోఆర్డినేషన్ చేస్తున్నట్లు తెలిపారు ఒక్కో ఎన్యుమరెటర్ రోజుకు 20 ఇండ్ల చొప్పున సర్వే చేస్తున్నారని తెలిపారు భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టబోయే వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు కోసం ఈ సర్వే ఉపయోగపడుతుందని అందువల్ల ప్రజలు సహకరించాలని కోరారు ఇప్పటి వరకు సర్వేకు సహకరిస్తున్నట్లు తెలిపారు ఎన్యుమరేటర్లకు ఎలాంటి ఒరిజినల్ డూప్లికేట్ పత్రాలను ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు అన్ని వివరాలు ఆప్షనల్ మాత్రమేనని కుటుంబ యజమాని ఇవ్వాలనుకున్న వివరాలు మాత్రమే ఇవ్వవచ్చని తెలిపారు/కుటుంబ సభ్యులు అందుబాటులో లేకున్నా డోర్ లాక్ ఉన్న యజమానికి వీలైన సమయంలో సర్వే వివరాలు సేకరించాలని ఎన్యుమరేటర్లకు సూచించినట్లు తెలిపారు తప్పిపోయిన ఇండ్లను తప్పకుండా గుర్తించి వారి వివరాలు కూడా సేకరిస్తామని తెలిపారు సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు ఒక కుటుంబంలో ఎంతమంది నివాసం ఉన్నా వారికి వారికి వేరువేరుగా ఫారాలు నింపుతారని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్ ముఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10మందికి రూ.18,000/-వేల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 10 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా. మంగళవారం రోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 10 మందికి ? 18,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సీసీ కెమెరాల పై వ్యాపారస్తులకు అవగాహన



**అక్షరవిజేత,చారకొండ:**

చారకొండ మండల కేంద్రంలో మంగళవారం వ్యాపారస్తులకు సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై శంషుద్దీన్ నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు మండలవ్యాపారస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుకాణదారులతో మాట్లా డుతూ సీసీ కెమెరాలు వలన దొంగతనాలను నిర్మూలించుటకు,వాస్తవాలను తెలుసుకోవడం కొరకుసీసీకెమెరాలుఎంతోఉపయోగపడతాయని,నేరస్థులను త్వరగా గుర్తించడానికి, అనుమానంగా కనిపించిన ఇతర వ్యక్తులను గుర్తించవచ్చని,మండలంలో నేరస్తులను అదుపులో ఉంచొచ్చని ఈసందర్భంగా అన్నారు. కనుక మండల ప్రజలు వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని,మండలంలో కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని వ్యాపారస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలరాంగౌడ్,మండలవ్యాపారస్తులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ భవనాల పూర్తి అయ్యేది ఎప్పుడో

**అక్షర విజేత కృష్ణ**

కృష్ణ మండల పరిధిలోని చెగుంట గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనం అసంపూర్తిగా మిగిలిపోయింది. కొత్త గ్రామ పంచాయితీ భవనాలు మంజూరు కావడంతో పాత గ్రామ పంచాయితీ భవనం కూల్చివేశారు అనేక గ్రామాల్లో నూతన గ్రామపంచాయితీ భవనాలు పిల్లర్ల దశలో ఆగిపోయాయి .గత సంవత్సరం మొదలుపెట్టిన నూతన భవనాల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు.గ్రామ పంచాయితీ భవనాలను త్వరగా పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పెళ్లికూతురికి ఆర్థిక సాయం అందజేసిన-లావణ్య

**అక్షరవిజేత,చారకొండ:**

చారకొండ మండలంలో ఒంటరి జీవితం సాగిస్తున్న గోరేటి రేవతి కి మంగళవారం బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి తిరుమల లావణ్య,10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి పెళ్లికూతురును చేశారు. రేవతి కళ్యాణం సందర్భంగా పెళ్లికూతురుని చేసి పెళ్లి ఖర్చుల కొరకు తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,పెళ్లికూతురు బంధువులు,ప్రజలు పాల్గొన్నారు.

## బాల్కొండలో బిజెపి నేతలకు పాలాభిషేకం





**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ మండల కేంద్రంలో శాశ్వత పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి, బిజెపి నేతలకు బాల్కొండ మండల, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పోస్ట్ ఆఫీస్ సొంత భవన నిర్మాణానికి బిజెపి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల, బాల్కొండ మండల కేంద్రగ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,ఆయా గ్రామాల కుల సంఘాల పెద్దల భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి జ్యోతి రా ఆదిత్య, ఉమ్మడి జిల్లా ఎం.పీ. ధర్మపురి అరవింద్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పలు సంఘాల సభ్యులు మాట్లాడుతూ బిజెపి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా, రైతులకు పిఎం కిసాన్ యోజన పథకం అందిస్తూ, ఉచిత బియ్యంఅందిస్తుందని, అమలు చేసినప్పటికీ గత ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అమలు చేసిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య శ్రీ లాంటిప్రజలకు ఉపయోగపడే పథకాలను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయా కుల సంఘాల పెద్దలు కోరారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ మండల చీరకాల వాంఛ అయినా పోస్ట్ ఆఫీస్ భవనం నిర్మాణం చేపట్టడం అభినందనీయమని, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆయా కుల సంఘాల పెద్దలు కందారపు రమేష్, సల్ల నరసయ్య, జెట్టి సాయన్న, నాన్న%శీ% హనుమాన్లు, సమూర్త లింబన్న, ఆరెపల్లి నరసయ్య, సల్ల గరిగే రాజన్న, గుండ్ర త్తి పోశెట్టి, గాండ్ల హరీష్, అంగారి రాజలింగం, గుంద్రత్తి ఇధన్ రావు, లింగాల హరీష్, దుద్దేలా గణేష్, సురేష్, జగన్, నవీన్, చిన్నయ్య, రాము, నందిని, శివానంద్, శ్రీకాంత్, భోజేందర్, రవీందర్, రాకేష్,%య% చింటూ, సత్యనారాయణ,లు బిజెపి నేతలకు ప్రత్యేక తెలియజేశారు. బిజెపికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని వారన్నారు. ఎం.పీ ధర్మపురి అరవింద్ జిల్లావ్యాప్తంగా, బాల్కొండ నియోజకవర్గంలో పర్యటిస్తూ గ్రామాలలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని, అభివృద్ధి పరుస్తూ, ప్రజల మ నన్నలు పొందుతూ, మళ్లీ ప్రజల ఆదరణలతో ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేస్తూ ముచ్చటగా మూడోసారి మళ్లీ హ్యాట్రిక్ సాధించాలని వారుపేర్కొన్నారు.

## ఇంటింటి సర్వేలో తప్పుడు వివరాలు నమోదు చేస్తే శాఖపరమైన చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ వెల్లడి



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ మండలం లోగల కిషన్ నగర్ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సమగ్ర పరిశీలించడానికి మంగళవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా విచ్చేసి కిషన్ నగర్ గ్రామాన్ని సందర్శించి, సర్వే చేస్తున్న బృందాల పనితీరును జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. అంతేకాకుండా కిషన్ నగర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాలను, ప్రైమరీ స్కూల్ పాఠశాలలను సందర్శించితనిఖీ చేశారు. ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సమగ్ర నమోదు పత్రాలను జిల్లా అదనం కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే నమోదులో ఎన్యు మారేటర్లు ప్రతి కుటుంబ సభ్యులతో సవినయంగా మాట్లాడుతూ, పూర్తిస్థాయి వివరాలను అడిగి తెలుసుకుని సమగ్ర సర్వే పత్రాలలో పూర్తిస్థాయి సమాచారం ఇంటింటికి కుటుంబ సమగ్ర సర్వేలో పొందుపరచాలన్నారు. సమగ్ర సర్వేలో ఎన్యు మారేటర్లు, సంబంధిత అధికారులు, మండల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట ఆర్డీవో రాజా గౌడ్, బాల్కొండ మండల ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీధర్, ఎం.పీ. ఓ. గంగ మోహన్, ఏ. ఎస్. ఓ.ప్రశాంత్, కార్యదర్శి రజనీకాంత్, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను బాల్కొండ ఎమ్మెల్యే



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల మండల కేంద్రంలో గల సహస్ర ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసినాకల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ ఎమ్మెల్యేవేముల ప్రశాంత్ రెడ్డి విచ్చేశారు. మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ %ఎవశ్రీజూఙఅస్త్ర% పంపిణీ కార్యక్రమాన్ని భీమ్గల్ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను భీమ్గల్ మండలంలో 224 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కల్యాణ లక్ష్మి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆడపిల్లలైన తల్లిదండ్రులకు బారం కలుగకూడదని, సదుద్దేశంతో ఆడపిల్లల ప్రతి తల్లిదండ్రులకు ఒక్కొక్క కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ సీ.ఎం.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే,ఆడ పిల్లల పెళ్లిళ్లు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తామని చెప్పి, ఇప్పటివరకు అమలు చేసిన దాఖలాలు లేవని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన ప్రతి ఆడపిల్లల తల్లిదండ్రులకు ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందించాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రభుత్వాన్ని కోరారు. భీంగల్ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, మార్కెట్ వ్యవసాయ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, భగత్, కౌన్సిలర్లు, తాసిల్దార్, మహిళా లబ్ధి దారులు, తదితరులు పాల్గొన్నారు.

## సదర్ సమ్మేళన కార్యక్రమానికి హాజరుకానున్న హరీష్ రావు

**అక్షర విజేత సిద్దిపేట**

17 తారీఖు ఆదివారం రోజున చింతల అజయ్ కుమార్ యాదవ్ నిర్వహించే బొమ్రహన్మన్ యాదవ సంఘం సిద్దిపేట వద్ద జరగబోయే సదర్ సమ్మేళనం కార్యక్రమానికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య చింతల అజయ్ యాదవ్ యాదవ సోదరులు పాల్గొన్నారు.జై యాదవ్ జై జై మాధవ్.



# విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పాటు, విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని మోతే గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ జి.ఎఫ్. మండల స్థాయి అంతర్ పాఠశాలల ఏడో ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విచ్చేశారు. అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల సందర్భంగాజ్యోతిని వెలిగించి, విద్యార్థులతో మార్చ్ ఫాస్ట్ నిర్వాహన సందర్భంగా విద్యార్థులకు చేశారుఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అభివాదం చేశారు. ఈ సందర్భంగా క్రీడోత్సవాల లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను, ఉపాధ్యాయులను, పి ఈ. టి లను,మోతే గ్రామస్తులను ఉద్దేశించి బాల్కొండఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమనికి స్ఫూర్తి నిచ్చిన మోతే గ్రామం తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. మాలి దశ తెలంగాణ ఉద్యమానికి కూడా మోతే గ్రామం ఊపిరిని పోసిందన్నారు. తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు,తెలంగాణ బి ఆర్ ఎస్. ప్రభుత్వం గెలుపొందెందుకు, అధికారంలోకి రావడానికి మోతే గ్రామస్తులు ముందున్నారని మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మోతే గ్రామస్తులను కొనియాడారు. జీవితంలో ఎదురయ్యే ఆటుపోటులనుఎదుర్కొని, నిలబడి క్రీడల్లో పాల్గొని మనోధర్యంతో గెలుపొందాలన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని, గెలిచినవారు మరిన్ని గెలుపుల కోసం, ఓడినవారు గెలుపు %యాశ్రీశీష% నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యతోపాటు విద్యార్థులు క్రీడలలో సైతం రానించి ముందుకు సాగాలన్నారు. మోతే గ్రామంలో అంతర్ పాఠశాలల క్రీడలు ఇంత గొప్పగా నిర్వహించడానికి మోతే గ్రామస్తులు, మోతే గ్రామ దాతలు, మోతే గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ముందుకు రావడం మోతే గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు పాల్గొన్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలియజేశారు. మోతే గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు,పాఠశాలల యజమాన్యాలకు,యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలియజేశారు. మా కుటుంబం మొత్తం క్రీడల బ్యాక్ గ్రౌండ్ నుండి ఎదగడం జరిగిందన్నారు. స్మార్ట్ ఫోన్ యుగంలో క్రీడలు అంటే మక్కువ ఉన్న ఈ రోజుల్లో, సురేష్,పి ఈ టి లు, అందరూ కలిసి క్రీడలు నిర్వహించడం కోసం ముందుకు రావడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలోమోతే గ్రామస్తులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, పిఆర్టియు నాయకులు పేరుపేరునా ధన్యవాదాలు బాల్కొండ ఎమ్మెల్యేవేముల ప్రశాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.






# నందిపేట్ మండల కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితి





**అక్షర విజేత, నందిపేట్ :**

నందిపేట్ మండల కేంద్రంలోని వ్యాన్ ల అడ్డా భూమి వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈరోజు రేష్మ బేగం సాజిద్ దంపతులకు సంబంధించిన భూమిని చదును చేస్తుండగా విడిసి సభ్యులు వచ్చి అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. నందిపేట లోని మెయిన్ రోడ్డు ఆర్మూర్ బైపాస్ పక్కన 925 సర్వే నెంబర్ లో ఒక ఎకరం 25 గుంటల భూమి కోర్టు లో తమకు అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చిందని సాజిద్ దంపతులు మీడియాకు తెలిపారు. తన మామ ఇస్మాయిల్ నుంచి భార్య రేష్మా బేగంకు వారసత్వంగా వచ్చిన భూమిని కోర్టు తీర్పు ఉత్తర్వులు రావడంతో తాము ఈరోజు భూమిని చదును చేస్తుండగా విడిసి సభ్యులు వచ్చి తమను అడ్డుకోవడం జరిగిందన్నారు. తమకు సంబంధించిన భూమిని కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన్నపటికి విడిసి సభ్యులు వచ్చి పనులు నిలిపివేయాలని మమ్మల్ని బెదిరిస్తున్నారని అన్నారు. విడిసి సభ్యులకు డబ్బులు ఇస్తేనే భూమిలో అడుగు పెట్టమని ఇవ్వకుంటే పనులు చెయ్యకుండా అడ్డుకుంటామని బెదరిస్తున్నారని సాజిద్ కుటుంబ సభ్యులు వాపోయారు. తాము ఎలాంటి ప్రభుత్వ భూమి కబ్జా చేయలేదని ఈ భూమి తమకు వారసత్వంగా వచ్చిన భూమిని విడిసి సభ్యులు అడ్డుకోవడం సరికాదని, కోర్టు తీర్పును విడిసి సభ్యులు దీక్కరించడం సరికాదని మండిపడ్డారు. తమను బెదిరిస్తున్న విడిసి సభ్యుల పై పోలీస్ స్టేషన్ పిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

# మున్సిపాలిటీ కమిషనర్ అన్ని విభాగాలు ఉన్నతాధికారులతో సమీక్ష



**అక్షర విజేత సిద్దిపేట**

పట్టణ పారిశుద్ధ్యనికి అధిక పట్టణంలో ఎక్కడ కూడా అపరిశుభ్రత ఉండకుండా చూడాలని సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ఉదయాన్నే పారిశుద్ధ కార్మికుల హాజరు తీసుకోగానే వెంటనే వార్డులలో పర్యటించాలని పర్యటిస్తూ ఎక్కడైనా పారిశుద్ధ్యపరమైన సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతినిధి నుంచి చెత్తను తడి ,పొడి హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారా లేదా అని పరిశీలించి ఎవరైనా అలా ఇవ్వనట్లయితే చెత్తను వేరు చేసే ఇవ్వాలని వారికి అవగాహన సైతం కల్పించాలన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా చెత్తకుప్పలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. ఎవరైనా బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేసినట్లయితే సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. మందపల్లి, లింగారెడ్డి పల్లి, 6 వార్డు,స్వచ్ఛబడిలో ఇంట్లో నుంచి వెలుపడే తడి చెత్త ద్వారా తయారవుతున్నటువంటి సేంద్రియ ఎరువు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మరియు తయారవుతున్నటువంటి సేంద్రియ ఎరువును రైతులకు, మొక్కలను పెంచే గృహ యజమానులకు విక్రయించాలని వాటిని సేంద్రియ ఎరువు కేంద్రాలలో ఉన్నటువంటి రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. పట్టణంలో మిగులు అభివృద్ధి పనులపై ప్రేరణ. డివైఈఈ తో చర్చించడం జరిగింది.పట్టణంలో ఎవరు కూడా నీటిని వృధా చేయకుండా నల్లాలకు మోటార్ లను బిగించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎవరైనా మంచినీటి నల్లాలకు మోటార్ లు బిగించినట్లయితే చర్యలు తప్పమన్నారు. పట్టణ ప్రజలకు ప్రతిరోజు సరైన సమయంలో మంచినీటిని అందిస్తున్నామని దాంట్లో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు.పట్టణంలో నిర్మిస్తున్న నూతన గృహాల వారికి అనుమతులు ఉన్నాయా లేవా అని పరిశీలించాలని అనుమతులుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని ఎవరు కూడా అనుమతులకు విరుద్ధంగా వెళ్ళవద్దని ఎవరైనా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లయితే చర్యలు తప్పమన్నారు. మరియు పట్టణంలో పలు రహదారుల వైపున ఉన్నటువంటి ఫుట్ పాత్ లను కేవలం పాదాచారుల కొరకు నిర్మించడం జరిగిందని ఫుట్ పాత్ లను ఆక్రమించి ఎవరైనా వ్యాపారాలు చేసినట్లయితే చర్యలు తప్పమన్నారు.పుర ప్రజలంతా కూడా ఇంటి పన్ను మరియు నీటి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. రెవెన్యూ సిబ్బంది సైతం 100 శాతం ఇంటి పన్ను వసూలు అయ్యేలా శ్రమించాలని పన్ను వసూల్లో సిద్దిపేటను ప్రథమ స్థానంలో ఉంచేలా కృషి చేయాలన్నారు. వ్యాపారస్తుల సైతం ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వ్యాపారాలను నిర్వహించాలన్నారు.

# గజ్వేల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి





**అక్షర విజేత గజ్వేల్:**

వార్షిక తనిఖీల్లో భాగంగా గజ్వేల్ పోలీస్ స్టేషన్ ను గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి సందర్శించారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి సర్వేస్ కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో సంబంధిత సీఐలు మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్



సమస్య లేకుండా చూసుకోవాలని తెలిపారు. కేడీలు బీసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు.అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు.ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు, సైదా, ముత్యంరాజు, ఎస్ఐలు యాదవ రెడ్డి, శంకర్, మరియు గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర సర్వే చేపట్టాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా వ్యాప్తంగా ప్రతి నివాస ప్రాంతంలోనూ ఏ ఒక్క ఇల్లూ మినహాయించబడకుండా ఇంటింటి సమగ్ర సర్వేను పూర్తి జాగురకతతో పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే కోసం హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ సందర్భంగా ఇళ్లకు అతికించిన స్టిక్కర్లపై నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వే ఫారంలోని ప్రశ్నావళి ప్రకారం నిర్ణీత నమూనాలో సమాచారాన్ని సేకరిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేశారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్ లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని అన్నారు. ప్రతీ ఎన్యూమరేటర్ రోజుకు సగటున కనీసం 15 ఇళ్లను సందర్శిస్తూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ, సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట రెంజల్ తహసీల్దార్ శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ విజయోత్సవాలు కావు రాక్షసోత్సవాలు




- కాంగ్రెస్ ఏడాది పాలన కమిషన్లకు కసరత్తులు చేయడానికి సరిపోయింది
- ప్రజాపాలన దరఖాస్తులు మూసిలో ముంచారా..? ఆరు గ్యారంటీలు గంగలో కలిపారా
- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

వంద రోజుల్లో అమలు చేస్తానన్నా ఆరు గ్యారంటీలకు ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేసిన దిక్కు లేదని, కాంగ్రెస్ వి విజయోత్సవాలు కావని రాక్షసోత్సవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ విమర్శించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలన కమిషన్లకు కసరత్తులు చేయడానికి, ఉన్నది లూటి చేయడానికే సరిపోయిందని, కాంగ్రెస్ ప్రజపాలన పేరుతో స్వీకరించిన దరఖాస్తులు మూసిలో ముంచారా..? ఆరు గ్యారంటీలు గంగలో కలిపారా అని ప్రశ్నించారు. తెలంగాణ సమాజం మొత్తం కాంగ్రెస్ ఏడాది పాలన చూసి అసహ్యించుకుంటున్నారని 6 నెలలకే కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకం కోల్పోయి 8 పార్లమెంట్ స్థానాలలో బిజెపిని గెలిపించడం జరిగిందన్నారు. ఈ రోజు ఏ మొఖం పెట్టుకొని ఉత్సవాలు అని వస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు,ఏడాది పాలన మొత్తం కమిషన్లకు కసరత్తులు చేయడం, ఉన్నది లూటి చేయడానికే సరిపోయిందని అన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల పాలన తెలంగాణాలో ఏడాది పాలన దోచుకోవడంలో బ్రిటిషోన్ని మించిపోయిందని ఎద్దేవా చేసారు. రైతన్నలకు రుణమాఫీ కాకా పండించిన పంటలు కల్లాలలో ఉండి అకాల వర్షానికి నష్టపోయి రైతు కన్నీళ్లు పెడుతుంటే కాంగ్రెస్ కు విజయోత్సవాలా..? ఏది మీ రైతు రాబోసా%శా%ఎక్కడ మీ పంట బోనస్%శా%? అని నిలదీశారు,కాంగ్రెస్ చేసేవి విజయోత్సవాలు కావు రాక్షసోత్సవాలు అన్నారు.యావత్ తెలంగాణ సమాజం మీరు చేసే వికృత చేష్టలకు సిగ్గుపడుతుందని ఏ వర్గం ప్రజలు మీతో సంబరాలు చేసుకోవాలో రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద మా ఆడబిడ్డలకు 2500 ఇచ్చినవ్ అని సంబరాలు చేసుకోవాలా చేయూత కింద మా అవ్వ, తాతలకు పెన్షన్ 4వేలకు పెంచినవ్ అని ఉత్సవాలు చేసుకోవాలా ఇళ్ళు లేని గారిబోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిచ్చినవ్ అని సంబరాలు చేస్తున్నారా యువ వికాసం పథకం కింద విద్యార్థులకు విద్య భరోసా 5లక్షలు ఇచ్చినవ్ అని సంబరాలు చేసుకోవాలానిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4వేలు ఇస్తున్నావని సంబరాలు చేయాలా..? చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇచ్చినవ్ అని ఉత్సవం చేయమంటావా..? పెళ్ళైన మా ఆడబిడ్డలకు తులం బంగారం ఇచ్చినవ్ అని ఉత్సవ పండగలు చేయాలాముఖ్యమంత్రి రేవంత్ కు, కాంగ్రెస్ నాయకులకు ఉత్సవాలు చేయడానికి సిగ్గుండాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఇచ్చిన గ్యారంటీలను, హామీలను డైవర్ట్ చేసే ప్రయత్నం చేద్దాం అనుకున్నారు కాని ప్రజలు ఇచ్చిన గ్యారంటీలు, హామీలు ఏమైనాయి అని అధికారాలను ప్రశ్నిస్తున్న పరిస్థితి మనం చూస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వలేదు మా భూమి వివరాలు ఎందుకు చెప్పాలి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ప్రజపాలనలో స్వీకరించిన దరఖాస్తులు మూసిలో ముంచారా...! ఆరు గ్యారంటీలను గంగలో కలిపారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. నేను కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేస్తున్న ప్రజల ఆస్తుల వివరాలు, వారి జీతాబత్యాల వివరాలు తెలుసుకునే ముందు దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకుల ఆస్తుల పైన, జీతాబత్యాల శ్వేతపత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. సర్వేకు బిజెపి వ్యతిరేకం కాదని ఇంటింటికి వెళ్లి రుణమాఫీ కాని రైతులు ఎందరు ఉన్నారో, రైతు భరోసా,పంట భీమా వర్తించక ఎందరు రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారో తెలుసుకోని వాళ్లకు న్యాయం చేయలన్నారు. వచ్చిన తెలంగాణలో పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు రాక ఎందరు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారో తెలుసుకుని వారి




కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తెలంగాణలో ఇప్పటికి గూడు లేక గోసటిల్లుతున్న గరిబోళ్ళని గుర్తించండి వారికీ నిలువ నీడనివ్వండి అన్నారు. ఇప్పటికి రేషన్ కార్డు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని పెన్షన్ రాని అవ్వ, తాతలు ఉన్నారని వారికీ మీరు తక్షణమే న్యాయం చేయలని డిమాండ్ చేసారు. అంతే కాని కులగణన పేరుతో, కుటుంబ సర్వే పేరుతో, మి సోనియామ్మ జన్మదినం పేరుతో కాలయాపన చేస్తే మేము చూస్తూ ఊరుకోము మీరు ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేసేవరకు విడిచిపెట్టేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ. బిజెపి కార్పొరేటర్ మాస్టర్ శంకర్, బిజెపి నాయకులు, ఇల్లందుల ప్రభాకర్, ఇప్పకాయల కిషోర్, ఆనంద్ బట్టికిరి, భాస్కర్ శివ నూరి, మఠం పవన్, పవన్ ముందడ, మారవార్ కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ముందస్తుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

### . . . గ్రూప్ -3 అభ్యర్థులకు కలెక్టర్ సూచన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఆర్మూర్ మార్గంలో అడవిమామిడిపల్లి వద్ద ఆర్.యూ.బీ(రైల్వే అండర్ (బ్రిడ్జి) నిర్మాణం పనులు కొనసాగుతున్న దృష్ట్యా, ఈ నెల 17, 18 తేదీలలో గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిర్ణీత సమయానికి ముందే తమకు కేటాయించబడిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. అడవిమామిడిపల్లి వద్ద ఆర్.యు.బీ పనులు జరుగుతున్నందున నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు నెల రోజుల పాటు నిజామాబాద్ - ఆర్మూర్ మార్గంలో వాహనాల రాకపోకలను దారిమళ్లించడం జరిగిందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రూప్-3 పరీక్షల కోసం ఆర్మూర్ వైపు వెళ్లాల్సిన వారు, ఆర్మూర్ నుండి నిజామాబాద్ వైపు వచ్చే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉన్నందున నిర్ణీత సమయం కంటే ముందుగానే బయలుదేరాలని కలెక్టర్ సూచించారు.

## కుల గణనపై కువిమర్శలు మానాలి

### ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అన్ హితవు.

**అక్షరవిజేత,మానకొండూరు:**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనపై ప్రతిపక్షాలు కువిమర్శలతో రాద్ధాంతం చేస్తున్నాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు కుల గణనకు ఎవరూ సాహసించని తరుణంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడమే కాకుండా ఈ నెల 6వ తేదీ నుంచి రాష్టంలో కుల గణన చేపట్టిందని వివరించారు కుల గణన చేపట్టడాన్ని స్వాగతించకుండా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు హేతుబద్ధత లేదని ఆయన స్పష్టం చేశారు ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.మహారాష్ట్ర ఎన్నికల్లో గెలవడం కోసమేనని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించడాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి తప్పుబట్టారు మహారాష్ట్ర ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఆగమేఘాలపైన కుల గణన చేయిస్తున్నామనడంతో కేటీఆర్ కు రాజకీయ పరిపక్వత లేదని తేలిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు యాస ప్రాసలతో నోటికేది వస్తే అది మాట్లాడితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఆ నమ్మకం లేకనే ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కేటీఆర్ గుర్తించు కోవాలన్నారు కుల గణన సర్వేపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు ఆ పార్టీ నాయకుల మాటల్లోనూ వైరుధ్యాలున్నాయని ఆయన పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేను మహారాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు ధర్మపాల్ మేష్రామ్ ఆ పార్టీ నాగ్ పూర్ సభలో స్వాగతిస్తున్నట్టు ప్రకటించగా తెలంగాణ కమలనాథులు మాత్రం కుల గణనపై కువిమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు కుల వివక్ష కుల వ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయనే సోయి ప్రతిపక్షాలకు లేకపోవడం విచారకమని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా విమర్శలు చేయడం ప్రతిపక్షాలకు పనిగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు కులాల గణన చేపట్టాలనే డిమాండ్ ముమ్మాటికీ న్యాయమైనదేనని ఎప్పటికైనా దీన్ని చేపట్టాల్సిందేనని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు ప్రతిపక్షాలు కుల గణనకు ఎదురవుతున్నట్లుగా చెబుతున్న సవాళ్లన్నీ ఊహాగానాలేనని ఆయన కొట్టి పారేశారు అయితే కుల గణనను చేపట్టడం ద్వారా ప్రభుత్వ పథకాలను అవసరమైన వర్గాలకు మెరుగ్గా చేరవేయడం సాధ్యమవుతుందన్నారు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి కుల గణనను సహకరించాలని ఆయన ప్రతిపక్షాలను కోరారు.

# జిల్లా కలెక్టర్, అదనపుకలెక్టర్, రెవెన్యూ సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి క్రై, వికారాబాద్ జిల్లా అదరపు కలెక్టర్ లింగయ్య నాయక్, రెవెన్యూ సిబ్బందిపై సోమవారం రోజున వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గ%శీ% లో గల లగచర్ల గ్రామంలో ఫార్మాసిటీ నిర్మాణం పనులకై, భూ సేకరణ, ప్రజా అభిప్రాయం సేకరణకు వెళ్తుండగా, వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిబ్బంది పై దాడికి నిరసనగా, మంగళవారం రోజున బాల్కొండ మండల రెవెన్యూ కార్యాలయం ముందు బాల్కొండ మండల తాసిల్దార్ తో పాటు, డిప్యూటీ తాసిల్దార్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు



ధరించి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ, జిల్లాకే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, రెవెన్యూ సిబ్బంది హేయమైన చర్య అని ఆయన ఖండించారు తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది ఖండించారు. జిల్లా ఉన్నంత అధికారులకే రక్షణ కరువైదని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు ఉంటాయని, తమ ప్రభుత్వానికి చెందిన నేతలు గాని, నాయకులు గాని అధికారులలో జోక్యం చేసుకోవాలని, పైరవీలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సాక్షాత్తు ప్రకటించారు. అయినప్పటికీ జిల్లా ఉన్నత అధికారుల పైనే దాడులు జరగడం పట్ల, అధికారులు విధులు నిర్వర్తించలేని పరిస్థితి నెలకొందన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎక్కడ కూడా తలెత్తకుండా, సీ.ఎం. రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు, ప్రత్యేక చొరవ తీసుకొని, జిల్లా ఉన్నత అధికారులపై దాడులు చేసిన వారు ఎంతటి వారైన కఠినంగా శిక్షించాలనిబాల్కొండ మండల తాసిల్దార్, రెవెన్యూ అధికారులు,సిబ్బంది, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సమగ్ర సర్వేకు ప్రజలు అందరు సహకరించాలి



అక్షరవిజేత, కొట్ పల్లి

ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని సమగ్ర సర్వే అధికారి విశ్వం పంతులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర సర్వే సిబ్బంది విశ్వం పంతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. సాంఘిక, విద్య, ఆర్థిక, ఉపాధి రాజకీయ కుల తదితరుల అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నారని దాదాపుగా 76 అంశాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచి నిర్దేశించిన కోడ్ ల పద్ధతి ద్వారా పత్రాలలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన

- అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు.
- విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం.
- విద్యార్థి దశలో సమయం వృధా చేయవద్దు, ఎంతో విలువైనది.
- చదువుకు సమయానికి ప్రాముఖ్యత ఇవ్వాలి.




అక్షర విజేత సిద్దిపేట

మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన మరియు ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన వెంటనే లాంటి సమస్య ఉన్న ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్ కి షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని సూచించారు.విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని సెల్ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భరత్, మరియు అధ్యాపకులు సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్



అక్షర విజేత, మోర్తాడ్ :

ముప్కాల్ మండలంలోని వేంపల్లి ప్రాథమిక సహకార సంఘం పరిధిలోగల కొత్త పల్లి గ్రామంలో వరికి కొనుగోలు కేంద్రాన్ని వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చంద రవి పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవిమాట్లాడుతూ, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. అంతేకాకుండ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు వరి ధాన్యానికి 2,320 రూపాయలు గిట్టుబాటు ధరతోపాటు, 500 రూపాయల బోనస్ ప్రతి క్వింటాల్కుసీ.ఎం. రేవంత్ రెడ్డి అందిస్తారని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టం పోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని రైతులు విక్రయించుకొని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, డైరెక్టర్లు, సిబ్బంది, అశోక్,శివ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

... కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

జిల్లాలో పెద్ద ఎత్తున వరి ధాన్యం దిగుబడులు చేతికందుతున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. రెంజల్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ కేంద్రానికి రైతులు తరలించిన ధాన్యం నిల్వలను, వాటి నాణ్యతను పరిశీలించారు. మాయిశ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సన్నరకం ధాన్యం సేకరిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం కొనుగోలు చేశారు, ఇంకా ఎంత పరిమాణంలో ధాన్యం కేంద్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులను ప్రశ్నించారు. గత సంవత్సరం రబీ, ఖరీఫ్ సీజన్లలో కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించిన ధాన్యం నిల్వల వివరాల గురించి ఆరా తీశారు. ఈసారి ముందస్తుగా కోతలు పూర్తయిన రైతులు పచ్చి ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాలుకు సుమారు రూ. 2200 ధర చొప్పున విక్రయించుకున్నారని, కొంత ఆలస్యంగా పంట కోతలు జరిపిన రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెస్తున్నారని, గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం కొంత తక్కువ పరిమాణంలో ధాన్యం వస్తోందని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గోనె సంచుల కొరత, రవాణాపరమైన ఇబ్బందులు వంటివి ఏమీ లేవని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటదివెంట ధాన్యం కొనుగోళ్లు జరపాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీ.డీ సాయాగౌడ్, ఐకెపి డీపీఎం సాయిలు, తహసీల్దార్ శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ప్రజలను రెచ్చగొట్టి అధికారులపై దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి
- టీఎన్జీవో జిల్లా సంఘం అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్



అక్షర విజేత ,నిజామాబాద్ ప్రతినిధి :

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ పై, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద కొంతమంది రైతుల ముసుగులో జరిపిన దాడిని టీఎన్జీవో స్ నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా%శీ%, దీనికి నిరసనగా టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేని ఆదేశాల మేరకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్,జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన జిల్లా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్ మాట్లాడుతూ రైతుల ముసుగులో విధి నిర్వహణలో ఉన్న జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న అధికారులపై ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమని, భవిష్యత్తులో ఇలాంటివి సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, ఇలాంటి దాడులు సిగ్గుచేటని, దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని తెలిపారు. జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుందని, చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారులు, ఉద్యోగుల మీద దాడులు చేయడం హేయమైన చర్యగా, దీనిని జిల్లా సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణరెడ్డి , కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, మచ్చుకురి సతీష్, సలహాదారులు ఆకుల ప్రసాద్, కోశాధికారి దినేష్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు కేపీ.సునీత, సంజీవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్ రెడ్డి, విశాల్ రెడ్డి, టీఎన్జీవో నాయకులు పాల్గొన్నారు.

## అధికారులపై దాడి చేయడం హేయమైన చర్య

**అధికారులపై దాడి చేసింది ముమ్మాటికి బిఆర్ఎస్ నాయకులే**

**తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

లగచర్లలో జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడి లో బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశాపూర్వకంగా సహకరించారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రైతులతో మాట్లాడటానికి తీసుకెళ్లి జిల్లా స్థాయి అధికారులపై దాడికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులను కఠినంగా శిక్షించాలని అన్నారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్ సూచనలతోనే దాడులు జరిగాయని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో రోజురోజుకు బీఆర్ఎస్ ఉనికి కోల్పోవడంతోనే ఇలాంటి దాడులకు ఆద్యం పోస్తున్నారని, ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. రైతులపై తమకు కూడా ప్రేమ ఉందని, వారికి ఎక్కడ అన్యాయం జరగకుండా తగిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరును ఓర్వలేకనే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు.ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో చాలా సందర్భాలలో రైతుల నుండి భూసేకరణ చేసినప్పటికీ ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని, ఈ సంఘటన చాలా బాధాకరమని అన్నారు.జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులపై రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ప్రస్తుతం దాడులు జరగడం విచారకరమని దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మెంబర్ కిషన్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎర్రవల్లి జాఫర్, పి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## తమ భూమిపై వీడీసీ జోక్యం తగదు



అక్షర విజేత, నందిపేట్ :



నందిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల వ్యాన్‌ల అడ్డా వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇబ్రహీం మనువరాలు అయినా రేష్మా బేగం-సాజిద్ దంపతులు సర్వే నెంబర్ 925 భూమిని చదును చేస్తుండగా నందిపేట్ గ్రామ విడిసి సభ్యులు అక్కడికి చేరుకొని చదును పనులను నిలిపివేయాలని ఆదేశించడంతో ఉద్రిక్త చోటు చేసుకుంది. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం మెయిన్ రోడ్-ఆర్మూర్ బైపాస్ మధ్యన గాక సర్వే నెంబర్ 925లో 1 ఎకరం 25 గుంటల భూమి గురించి కోర్టు తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని రెండు రోజుల క్రితం రేష్మ- సాజిద్ ప్రెస్ మీట్ ద్వారా వివరాలు తెలియజేశారు. మంగళవారం పనులు ప్రారంభించగా విడిసి సభ్యులు రావడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసుల జోక్యం తో వివాదానికి తాత్కాలిక విరామం ఏర్పడింది. ఈ భూమి తన మామ ఇస్మాయిల్ నుంచి భార్య రేష్మా బేగంకు వారసత్వంగా వచ్చిన భూమి అని, కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో చదును చేసే పనులు మొదలుపెట్టామన్నారు. కానీ విడిసి సభ్యులు పనులు ఆపాలని బెదిరించడం చట్ట విరుద్ధం అని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ప్రభుత్వనికి మధ్య వ్యాజ్యం లో విడిసి సభ్యుల జోక్యం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు . "ప్రభుత్వ భూమి కబ్జా చేయడం లేదు, మా భూమి లో మేము రావద్దు అని వారు ఎలా ఆదేశిస్తారని " అని దంపతులు మండిపడ్డారు.ఈ అంశంపై "అధికారులు స్పందించి మా సమస్యను త్వరగా పరిష్కరించి వి డి సి జోక్యం లేకుండా చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మహారాష్ట్ర ప్రజలను మోడి మోసం చేశారు

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

17 మెగా ప్రాజెక్టులను మోదీ గుజరాత్‌కు తరలించుకొని పోయి మహారాష్ట్ర ప్రజలను మోసం చేశారని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ విమర్శించారు. మహారాష్ట్ర ఎన్నికల లో భాగంగా ధర్మాబాద్ లో మంగళవారం జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్, ఏఐసీసీ మైనారిటీ సెల్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి,నాందేడ్ ఎంపీ అభ్యర్థి రవీంద్ర వసంత్ రావు చవాన్, నైగావ్ ఎమ్మెల్యే అభ్యర్థి మినల్ నిరంజన్ పాటిల్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతు అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా తమ పార్టీదే అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అసత్య ప్రచారం చేస్తుందన్నారు.మహారాష్ట్రలో కూడా దేశంలో అత్యధికంగా మహారాష్ట్రలోనే ఎక్కువ అన్నదాతల ఆత్మహత్యలు జరిగాయన్నారు. కేంద్ర, మహా రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని అంబానీలకు మేలు చేయాలని ప్రధాని మోదీ భావించారని అపార్టి ని ఓడించాలని షబ్బీర్ ఆలీ పిలుపు నిచ్చారు.

# మహిళలకు అండగా షి టీమ్ పోలీసులు

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు




**అక్షర విజేత కృష్ణ**

నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను లైంగికంగా, మానసికంగా వేధించిన అలాంటి వారి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని షి టీమ్ పోలీసులు తెలిపారు.మగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళా చట్టాల పైన, సీసీ కెమెరాలు, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మహిళలకు, విద్యార్థినిలకు అండగా షి టీమ్ పోలీసులు పనిచేస్తున్నారని ఎవరైనా లైంగికంగా వేధించిన, మానసికంగా బాధపెట్టిన, సోషల్ మీడియా ద్వారా ఫోన్లో అనుచిత పోస్టులు చేసిన, మీ పిల్లలు స్కూల్ కి వెళ్లి వచ్చే సమయంలో వేధించిన అలాంటి వారి వివరాలు షి టీమ్ %చీశీ% 8712670398 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలనీలలో ఎవరైనా కొత్త (అపరిచిత) వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కాలనీలో దొంగతనాలు జరగకుండా భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని, దొంగతనాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రస్తుత కాలంలో ఆధునిక సాంకేతిక వ్యవస్థ పెరిగినందున దాంతోపాటు సైబర్ నేరాలు కూడా పెరిగినాయి అని సైబర్ నేరగాళ్లు మోసపూరితంగా లాటరీ తలిగిందని, మీకు ఏలాంటి ఇంట్రెస్ట్ లేకుండా లోన్స్ వస్తుందని, తమకు సంబంధించిన వారి డీపీ ఫోటో పెట్టుకుని డబ్బులు ఇవ్వాలని అడిగిన అలాంటి వాటిని నమ్మరాదని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచన విధానంలో మార్పు వస్తే విజయం మీదే

- కలలు కనాలి - సాకారం కోసం కష్టపడాలి
- బుద్వేల్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులతో కే ఎల్ ఆర్




**అక్షర విజేత మహేశ్వరం**

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం,చెప్పినట్టు కలలు కనండి వాటిని సాకారం చేసుకోనే దిశగా విద్యార్థులు కష్టపడాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,సూచించారు.రంగారెడ్డి జిల్లా బుద్వేల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులతో మమేకం అయ్యారు. కెఎల్ఆర్.ట్రస్టు నిర్వహించే లీడ్ ఇండియా ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ... ఉన్నతమైన లక్ష్యాలతో కష్టపడి చదివితే తప్పకుండా విజయం వరిస్తుందన్నారు.పేదరికం పోవాలన్నా.గొప్ప వ్యక్తులుగా కావాలన్నా. చదువు ఒక్కటే మార్గం అన్నారు .నలుగురికీ ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలని విద్యార్థులకు సూచించారు.

# ధాన్యం కొనుగోలు విషయంలో సమస్యలు ఉంటే అదికారుల దృష్టి తీసుకురండి

**-జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**చిగురుమామిడి:అక్షర విజేత:**

ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు.మంగళవారం చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్, చిగురుమామిడి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెంటర్ కు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేసి మిల్లులకు పంపాలని రైతులు దళారుల బారిన పడకుండా చూడాలని తెలిపారు. దీనికి అనుగుణంగా గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచుకొవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, తహసీల్దార్ ముద్దసాని రమేష్, సెంటర్ నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

# ఉమామహేశ్వరి దేవాలయంలో కార్తీక సందడి!

**పి,రమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కార్తీక దీపాలు!!**





**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలో కొలువైన పురాతన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్లోళ్ల రమాదేవి తిరుపతిరెడ్డి పుణ్య దంపతుల సహకారంతో లక్షదీపర్చిన నిర్వహించారు. లక్ష కార్తీకదీప లు వెలిగించడంతో ఆలయ పరిసరాలు దీపాల కాంతులతో వెలిగి పోతూ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయమునకు వచ్చిన భక్తులకు పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్త పుణ్య దంపతులు, మరియు పట్లోళ్లరమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతులు. దర్శనమునకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల అన్నపూర్ణాదేవి, గోవిందరాజ్ గుప్తా పుణ్య దంపతులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్-9 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన అల్ఫోర్స్ విద్యార్థిని

**అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి పలువురి అభినందనలు**



**అక్షర విజేత వర్ధన్నపేట**

వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన తూల్ల నిధిలా నేహా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న తూల్ల నిధిలా నేహా అనే విద్యార్థిని గోవాలోని కరస్వడా లోని పెడ్డెమ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వరల్డ్ ఫునాకొషి షాటోఖాన్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 10 వ తేదీ వరకు నిర్వహించిన పద్నాలుగవ ఎఫ్ ఎస్ కె ఏ వరల్డ్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో అండర్-9 విభాగంలో బంగారు పతకాన్ని సాధించింది.గ్రాండ్ మాస్టర్ హన్షి కెవిన్ ఫునాకొషి, టోర్నమెంట్ ప్రెసిడెంట్ హన్షి హసన్ ఎం ఇస్మాయిల్,టోర్నమెంట్ డైరెక్టర్ హన్షి జోస్ చాగస్, టోర్నమెంట్ కో ఆర్డినేటర్ సెన్సీ సునీల్ చౌహాన్ చేతుల మీదుగా నిధిలా నేహా కు గోల్డ్ మెడల్ అందజేశారు.వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని నిధిలా నేహాను పాఠశాల యాజమాన్యం,గ్రామస్థులు,అభినందనలు తెలిపారు.

# ఆడబిడ్డ పెళ్లికి రూ.3 లక్షల ఆర్థికసాయం.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్.**

**సస్పెన్షన్ కు గురైన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం.**



**అక్షరవిజేత,మానకొండూర్:**

అమ్మ అధైర్య పడకండి నేను మీకు అండగా ఉంటా అంటూ ఇచ్చిన మాటను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలబెట్టుకున్నారు అన్న ఉద్యోగం కోల్పోవడంతో ఆడబిడ్డ పెళ్లికి రూ. 3 లక్షలు ఆర్థిక సాయం అందజేసి ఆ ఇంట వెలుగులు నింపారు కేటీఆర్అమ్మ అధైర్య పడకండి నేను మీకు అండగా ఉంటా అంటూ ఇచ్చిన మాటను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలబెట్టుకున్నారు ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని ఆందోళన చేసిన మానకొండూర్ నియోజకవర్గం గంగిపల్లి గ్రామానికి చెందిన బెటాలియన్ కానిస్టేబుల్ ను సర్వీస్ నుంచి తొలగించగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశారు.ఉద్యోగం నుంచి తొలగించడంతో పాటు ఈనెల 14న తన చెల్లెలి పెళ్లి ఉండడంతో తన తల్లి తీవ్ర బాధలో ఉందని శ్రీనివాస్ రెండు రోజుల క్రితం సిరిసిల్ల పర్యటనకు వెళ్లిన కేటిఆర్ ను కలిపి తెలిపాడు వెంటనే శ్రీనివాస్ తల్లితో ఫోన్లో మాట్లాడిన కేటీఆర్ బిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం చేస్తానని శ్రీనివాస్ ను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకునేలా కొట్లాడుతానని భరోసానిచ్చారు. శ్రీనివాస్ తల్లికి ఇచ్చిన మాట ప్రకారం వారి కూతురి వివాహం కోసం రూ. 3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు మంగళవారం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# జాతీయస్థాయి క్రీడలలో ఏకశిల ఆణిముత్యాలు




**అక్షర విజేత ఐనవోలు**

ఐనవోలు మండలం, ఖమ్మం హైవెలోని ఏకశిల సి. బి. ఎస్. ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ విద్యార్థులు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ గౌరు తిరుపతి రెడ్డి విజేతలను అభినందించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏకశిల విద్యా సంస్థల అధినేత గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ లక్ష్యంగా ఏకశిల విద్యా సంస్థలు పని చేస్తున్నాయన్నారు. ఆ తర్వాత స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఫుట్ బాల్, హాండ్ బాల్, హాకీ, బేస్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, కరాటే, రెజ్లింగ్, మొ. క్రీడా విభాగాలలో రాష్ట్ర స్థాయిలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులను గౌరు తిరుపతి రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్స్ తో సన్మానించారు. నెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఒలింపిక్ అసోషియేషన్, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ %డ% స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో ఎంపికైన 9 వ. తరగతికి చెందిన జి. నాగరాజుని మెమొంటో, సర్టిఫికేట్ ఇచ్చి దుశ్శాలువాతో ఘనంగా అభినందించి, ఆశీర్వదించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. డి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, పి.ఇ.టి.లు నర్సయ్య, నరేశ్, రవీందర్, మనోజ్, రాజేష్, రజినీకర్, ప్రేమ్, సుభాష్, కళ్యాణి, రజిత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ద్విగ్విజయం చేశారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గోమాతకు సీమంతం



### వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్



**అక్షర విజేత గజ్వేల్ :**

గజ్వేల్ పట్టణ కేంద్రంలోని రామాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు,ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ అధ్యక్షతన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గోమాతకు సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్,సిద్దిపేట వాసవి క్లబ్ యూత్ ప్రెసిడెంట్ అర్వపల్లి హరికిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం శుద్ధ ఏకాదశి రోజున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత పారాయణ కార్యక్రమము,గోమాతకు సీమంతం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న గజ్వేల్- ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ కు వాసవి క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఆ కన్యకా పరమేశ్వరి అమ్మవారి,గోమాత ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని వారు కోరారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోమాత సీమంతం మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మెట్టయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్,సిద్ధి బిక్షపతి,లింగమూర్తి,హరినాథ్, హరికిరన్,వాసివి క్లబ్,జనరల్ సెక్రెటరీ సిద్ధి నవీన్,వాసవి క్లబ్ కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం,గౌరీ శంకర్,ఎర్రం శ్రీనివాస్,సిరిపురం సత్యనారాయణ,ప్రశాంత్,ఉమేష్,చంద్రశేఖర్, ఎన్పీ. శ్రీనివాస్,కాశీనాథ్,జగ్గయ్యగారి లత,నాగమణి,శారద,లక్ష్మి,తది పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనలో మేడే 1న కార్మికుల సెలవు దినాన్ని ప్రకటించకుండా

# మోసం చేయడం దుర్మార్గమైన చర్య

**అక్షర విజేత మహేశ్వరం**



### బి.దత్తు నాయక్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

ప్రపంచంలో కార్మికులు రోజుకు 18 నుండి 20 గంటలు పనిచేస్తూ ఎన్నో ఏండ్లుగా 8 గంటల పనిదినం అమలు చేయాలని పోరాటాలు, ఉద్యమాలు చేసిన అనంతరం యజమాన్యాలు 8 గంటల పనిని అంగీకరించక యధావిధిగా 18 నుండి 20 గంటలు పనిచేయాల్సిందేనని కార్మికవర్గంపై నిరంకుశమైన దాడులను తిప్పికొట్టిన రోజు మే 1, 1886 అని ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. దత్తు నాయక్ అన్నారు. కార్మికులు పోరాటాలు కొనసాగిస్తుంటే, అమెరికా చికాగో నగరంలో కార్మికులు మే 1న 1886 నాడు 8 గంటల పని అమలు కోసం సమ్మె చేస్తాం అనే నినాదంతో విస్తృతమైన ప్రచారం చేసి మే 1న కంపనీల్లో విధులకు హాజరు కావాలని సైరెన్‌లు మోగుతుంటే, మరో ప్రక్క కార్మికులు రోడ్లపైకి వచ్చి కంపెనీల్లో పనిచేయకుండా 8 గంటల పనిదినం, 8 గంటల విశ్రాంతి, 8గంటల వినోదం కోసం సాగిన సమరంలో పాల్గొన్న వేలాది కార్మికులను చూసిన యజమాన్యాలు కార్మికులపై విచక్షణారహితంగా దాడులు జరుపటమే కాకుండా, పోలీసుల కాల్పులు జరిపి 8 మంది కార్మికులను పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులలో ఉన్న 8 గంటల పని కోసం కన్నెర్ర చేసిన కార్మిక లోకం యజమాన్యాలపై సమ్మెతో దిగివచ్చిన నాటి యజమాన్యాలు 8 గంటల పనిదినం అమలు చేస్తామని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వినోదం కొనసాగిస్తామని హామీ ఇవ్వటంతో చనిపోయిన వారి రక్తంలో తడిసిన చొక్కాలను ఎగురవేసినవే నేటి ఎర్రజెండాలు ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల ఎర్రజెండా కార్మికుల పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల వల్ల సాధించుకున్న 8 గంటల పని మే 1న సాధించిన సందర్భంగా ప్రపంచంలోని పెట్టుబడిదారి ఇతర దేశాల అధినేతలు కూడా ప్రపంచ వ్యాప్తంగా మే 1వ తారీఖున సెలవు ప్రకటిస్తుంటే, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మొదటి సంవత్సర పాలనలో మొట్టమొదటిసారి మే1న 'మేడే' కార్మికుల సెలవు దినం క్యాలెండర్‌లో మే1న మేడే దినంకు చోటు దక్కకపోవటం ప్రభుత్వ హేయమైన చర్య అని ఆయన ఖండిరచారు. మే 1నాడు రాజకీయపార్టీలకు అతీతంగా కార్మికవర్గం ఎక్కడ వీల్కెదే అక్కడ ఎర్రతోరణాలు, ఎర్రజెండాలు ఎగురవేసి నాటి అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, శ్రద్ధాంజలి ఘటిస్తూ, సభలు, సమావేశాలు జరుపుతూ సెలవును కార్మికవర్గం ఒక దీక్షా దినంగా, పోరాట దినంగా మే 1న కార్మికుల ఐక్యత కోసం కార్మికుల హక్కుల ప్రయోజనాలు కాపాడటం కోసం కార్మికవర్గం ఒక్కటవుతున్న విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి తెలియకపోవటం విచారకరమని ఆయన అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం మే 1తారీఖున మేడేను కార్మికుల సెలవు దినంగా ప్రకటిస్తున్నప్పటికి ఈసారి 2025వ సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ క్యాలెండర్‌లో మేడేను పొందుపర్చకుండా కార్మిక వర్గాన్ని అవమానించటాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. రేవంత్ రెడ్డి పాలన పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు, బడా వ్యాపారస్తులకు సంతోషపెట్టే చర్య తప్ప కార్మిక వర్గానికి ఏ విధమైన మేలు జరగదని ఆయన నిశితంగా విమర్శించారు. ముఖ్యమంత్రి వెంటనే క్యాలెండర్‌లో మే 1న సెలవు ప్రకటించాలని, ప్రకటించకుంటే రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అభినందనలతో.

ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు
బి. దత్తు నాయక్

# పోచమ్మ కుంట సుందరీకరణ పనుల్ని పరిశీలించిన ఎమ్మెల్యే





**అక్షర విజేత మహేశ్వరం**

చెరువుల్లో గుర్రపు డెక్కన్ తొలగించడానికి అధికారుల అనుమతి అవసరం లేదు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ లోని పోచమ్మ కుంట సుందరీకరణ పనులు పరిశీలించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యేసబితా ఇంద్రా రెడ్డి, మాట్లాడుతూ గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,హయాంలో ప్రతి చెరువు కూడా మురికి కూపాలుగా కాకుండా మిషన్ భగీరథ ద్వారా చెరువు పూడికాలు తీసి సుందరీకరణ చేసి ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాలాపూర్ రెవిన్యూ లో 42 చెరువులు కుంటలు ఉన్నాయని ఇట్టి చెరువులన్నీ కూడా గొలుసు కట్టు చెరువులని చుట్టుపక్కల కాలనీలు ఉండడంవల్ల మురికి నీరు చేరుతుందని దుర్వాసన వస్తుందని భావించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హయాంలో ఎస్ ఎన్ డి పి నాళాల ద్వారా ఇక్కడున్న డ్రైన్ వాటర్ మొత్తాన్ని పెద్ద చెరువు చుట్టూ ఎస్ ఎన్ డి పి నాలాను ఏర్పాటుచేసి బయటకు పంపించడం జరిగింది. ముఖ్యంగా చెప్పాలంటే పోచమ్మ కుంటకు గత ప్రభుత్వా హయాంలో రెండు కోట్ల రూపాయల సాంక్షన్ చేయడం జరిగిందని టెండర్ పిలిచి ఇట్టి పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే, తెలిపారు. చెరువులు గుర్రపు డెక్క తో నిండి ఉండకుండా కచ్చితంగా ప్రతి చెరువులు కూడా బ్యూటిఫికేషన్ చేయాలి ఒక మహేశ్వరం నియోజకవర్గంలోని 11 చెరువులను బ్యూటిఫికేషన్ చేయడం జరిగిందని. చెరువుల సుందరీకరణకు గత ప్రభుత్వ హయాంలో 40 కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేయడం జరిగిందని కొన్ని జరుగుతున్నాయి కొన్ని పూర్తి అయినవి దానికి సహకరించాలని రాజకీయ కోణంతో చూడకుండా ప్రజల అవసరాలు తీర్చే విధానానికి తోడ్పడాలని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించాలి అంటే అధికారుల అనుమతి అవసరం లేదని హెచ్ఎండిఏ వారి బాధ్యతగా భావించి గుర్రపు డెక్కన్ తొలగించాలని సబితా ఇంద్రా రెడ్డి,పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వరద కాలువలో దూకి వృద్ధుడు మృతి

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ గ్రామానికి చెందిన కుందారపు గంగాధర్( 70) అనే వృద్ధుడు కిషన్ నగర్ గ్రామంలో గల ఎస్ ఆర్ ఎస్ పి వరద కాలువ బ్రిడ్జి వద్దకు వెళ్లి, వరద కాలువ నీటిలో దూకి చెందాడని బాల్కొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ విట్టల్ తెలిపారు.పోలీసుల, కుటుంబ సభ్యులవివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. కుమ్మరి గల్లి నివాసం ఉంటున్నారని, గత కొంతకాలంగా కుందారపు గంగాధర్ ప్రతిరోజు తాగుతూ, మద్యానికి బానిసై, మతిస్థిమితం సరిగా లేదని,అప్పుడప్పుడు బాగా తాగి బయటకు వెళ్లి తిరిగి వచ్చే వారని వారు తెలిపారు. ఈనెల ఉదయం సుమారు 11 సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి, బాగా మద్యం సేవించి, కిషన్ నగర్ గ్రామానికి వెళ్లి అక్కడ గల వరద కాలువ బ్రిడ్జి పై నుండి నీటిలో దూకి మృతి చెందాడని వారు తెలిపారు.మృతుని కుమారుడు కుందారపు శ్రీను కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించినట్లు బాల్కొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ విట్టల్ తెలిపారు.



## శ్రీలక్ష్మి నరసింహ స్వామి హుండీ ఆదాయం లక్ష ముప్పై ఏడు వేలు!!

**అక్షర విజేత, శివంపేట.**



శివ్వంపేట మండల కేంద్రంలోని సికింద్లపూర్ గ్రామ శివారు లో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం నాడు లెక్కించారు,దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ రంగారావు,కార్యనిర్వహణ అధికారి శశిధర్,జూనియర్ సహాయకుడు నరసింహారెడ్డి ల సమక్షంలో ఏడు నెలల ఆదాయాన్ని లెక్కించగా 1,37,076 /-రూపాయలు వచ్చినవి అని ఈవో తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలి. డీపీవో.

**అక్షరవిజేత మామడ:**



సర్వే చేసే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని డీప్పీవో రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని బురదపల్లి, గాయిద్ పల్లి, మొండిగుట్ట, బూరుగుపల్లి గ్రామాల్లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గంగసాగర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, హరీష్, శ్రావణి, ఎన్యూమరేటర్ లు, సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక ప్రింట్ మీడియా ప్రచార కార్యదర్శిగా ముసిని అంజన్ కుమార్

**అక్షరవిజేత,దేవరకొండ**



తెలంగాణ ఐక్యవేదిక ప్రింట్ మీడియా ప్రచార కార్యదర్శిగా దేవరకొండ పట్టణం వాసి ముసిని అంజన్ కుమార్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు ప్రచార కార్యదర్శిగా నియమింపబడిన ముసిని అంజన్ కుమార్ దేవరకొండ నియోజకవర్గం లో గత 30 సంవత్సరాల నుండి అందరికీ అందుబాటులో ఉంటూ విశేష అనుభవం కలిగిన పత్రికా విలేకరిగా పని చేస్తూ, అందరికి సుపరిచితుడై కలిసిమెలిసి ఉంటూ, తోటి మిత్రులకు, అందరికీ అన్ని విషయాలలో శైలిలో సహాయం చేస్తుంటారు. ఈ సందర్భంగా ముసిని అంజన్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ చేనేత ఐక్యవేదికలో నన్ను ప్రచార కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సలహాదారుడు సిరిపోతు శ్రీరాములకు లకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేస్తూ నాయొక్క పదవికి శ్రద్ధతో శాయ శక్తుల కృషి చేస్తానని, పద్మశాలి జాతి శ్రేయస్సు కోసం ఎల్లవేళలా పాటుపడతానని అన్నారు పద్మశాలి, చేనేత సమస్యల పట్ల తక్షణం స్పందించి ముందుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## కేజీబీవి పాఠశాలను తనిఖీ చేసిన జిసిడిఓ బాగ్యలక్ష్మి




**అక్షర విజేత, ఏర్గట్ల :**

ఏర్గట్ల కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాకు జి సి డి వో భాగ్యలక్ష్మి రావడం జరిగింది. బిల్డింగ్ మొత్తం పరిశీలించడం జరిగింది. కిచెన్. పాఠశాల పరిసరాలను పరిశీలించట జరిగింది. పాప పడడానికి కురణాలు తెలుసుకోవడం జరిగింది. మళ్ళీ ఎపుడు ఇలాంటి సంఘటన జరగకూడదని ఉపాధ్యాయులకు అందరికి చెప్పటం జరిగింది. పిల్లలతో మాట్లాడటం జరిగింది. ఎస్ ఓ సంధ్యను విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.

## జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన బాల్కొండ ఎమ్మెల్యే

**అక్షర విజేత మోర్తాడ్ :**



బాల్కొండ మండలంలో గల ఆదర్శ కళాశాలలో సీ.ఈ. సి. ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి అపర్ణ విద్యార్థిని జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కావడం పట్ల, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన బి.అపర్ణ అనే విద్యార్థినిని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అభినందించి ప్రశంసించారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 17, ఖో ఖో రాణించి నిజాంబాద్ జిల్లాకే ఉత్తమ అవార్డు తీసుకువచ్చిందని, బాల్కొండ మండల ఆదర్శ కళాశాలప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, పి.డి.ముత్తన్న లు బాల్కొండఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బాల్కొండ ఎమ్మెల్యే స్పందించి బాల్కొండ లోని లోని అమ్మకళాశాలను సందర్శించి, జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు సాధించిన బి. మీ అపర్ణఅనే విద్యార్థిని, ప్రిన్సిపాల్ ను, పి.డి ముత్తన్నను,ఉద్య ఉపాధ్యాయుల, అధ్యాపకుల బృందాన్నిఎమ్మెల్యేవేముల ప్రశాంత్ రెడ్డి అభినందించి, ప్రశంసించారు. డిసెంబర్ 5, 6, 7, 8, తేదీలలో ఉత్తరప్రదేశ్లోని అయోధ్యలో జరిగే జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో బి.అపర్ణ అనే విద్యార్థిని పాల్గొంటుందని,పాఠశాల కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయుల బృందం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, శ్రీనివాస్, దత్తాద్రి, విజయలక్ష్మి, విగ్నేష్, బిరాజ్ గణేష్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# భూమికి భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎమ్మెల్యే



- ఫ్యూచర్ సిటీకి 300 ఫీట్ల రోడ్డు అవసరమా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- రోమ్ నగరం తగలబడి పోతుంటే రోమ్ చక్రవర్తి ఫిడెల్ వాయిస్తున్నట్టుంది రేవంత్ పరిపాలన



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు భూములు కోల్పోతున్న రైతులతో సమావేశమైన మన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ :- అగర్మియాగుడా, లేమూరు, తిమ్మాపూర్, రాచులూరు ఈ నాలుగు గ్రామాల రైతుల దగ్గర ఫ్యూచర్ సిటీకి మూడువందల ఫీట్ల రోడ్డు కోసం అక్రమంగా రైతుల దగ్గర భూమిని తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ ఒక గంట మీ అధికారులతో కూర్చుని ఆలోచించండి నిజానికి ఈ రోడ్డు అవసరమా? అటుపక్క సాగర్ రోడ్డు, ఇటుపక్క శ్రీశైలం రోడ్డు, మధ్యలో రోడ్డు అవసరమా కావలసి ఉంటే తిమ్మాపూర్ రోడ్డు ఉండగా ఈ రోడ్డు దేనికి ఉపయోగం రైతులను వేధించడానికే కదా. ఇక్కడి భూమి ఖరీదు సుమారు నాలుగు నుంచి ఐదు కోట్ల ఖరీదు ఉంటుంది కానీ మీరు ఇచ్చేది 19 లక్షలు ఇది మీకు న్యాయమా ముఖ్యంగా ఈ రోడ్డు అవసరమా ఎవరి కోసం వేస్తున్నారు చెప్పాలంటే ఏ రైతు దగ్గర ఎంత భూమి తీసుకున్నారో వారికి అంత భూమిని ఇవ్వండి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సొంత నియోజకవర్గ రైతులకే న్యాయం చేయని వారు తెలంగాణ రాష్ట్రంలోని అందరి రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారని ఎద్దేవా చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన పోరాడుతామని సబితా ఇంద్రారెడ్డి,తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ బాధిత రైతులు మరియు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

అక్షరవిజేత,దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 420 హామీలు అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే సరిపోదు రేవంత్ రెడ్డి మీరు ఇచ్చిన హామీలను మీరే నెరవేర్చేదాక మేము ఊరుకునే ప్రసక్తి లేదు అని తేల్చి చెప్పిన బిఆర్ఎస్ ఎస్సీ సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ డిమాండ్ చేశారు నీ సొంత నియోజకవర్గంలో రైతులకు తెలియకుండా ఫార్మసీ కంపెనీ పెడదామని ప్రజలకు తెలియకుండానే అధికారులు మీ చేతిలో ఉన్నారని ఆ జిల్లా కలెక్టర్ ను అధికారులను పంపితే అక్కడ ఏం జరిగిందో తెలుసు కదా మీకు ఇష్టం వచ్చినట్టు రాష్ట్రాన్ని పరిపాలిస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదు మీ ఎమ్మెల్యేలు మీ ఎంపీలు ఏ నియోజకవర్గంలో ఏ ఊర్లలో తిరిగిన ప్రతి రైతు మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటారు మీరు ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా మీరు రైతులను ప్రజలను మోసం చేస్తూ ఊర్లలో తిరగడం సిగ్గు అనిపించడం లేదా మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చమని ప్రశ్నించే ప్రజలను భయం భ్రాంతులకు గురి చేస్తారా మేమేమైనా భయపడతామా కొడంగల్ నియోజకవర్గంలో కలెక్టర్ కు అధికారులకు ఏ విధంగా బుద్ధి చెబుతున్నారు రైతులు అది చూసైనా నీ ప్రభుత్వం తీరును మార్చుకో రేవంత్ రెడ్డి మీరు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ప్రజల జీవితాలతో రైతుల జీవితాలతో చెలగాటమాడితే తిరుగుబాటు తప్పదని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ డిమాండ్ చేశారు



బిఆర్ఎస్ ఎస్సీ సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరిగోవర్ధన్

# గూడూరు గురుపీఠంలో మంగళవారం ప్రత్యేక పూజలు !!





అక్షర విజేత, శివంపేట.

మెదక్ జిల్లారాష్ట్రంలోనే ఆధ్యాత్మికతకు మారుపేరుగా వెలుగొందబోతున్న మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రపంచంలో ఎక్కలేని విధంగా గూడూరు గ్రామంలో నిర్మిస్తున్న సాయిబాబా దేవాలయం దత్తాత్రేయ స్వామి గూడూరు గ్రామానికి చెందిన స్వర్గీయ పెద్దగోని జిన్నారం పెద్దగోని అంజమ్మ – లింగయ్య గౌడ్ పుణ్య దంపతుల కుమారుడు బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీగురుపీఠం ట్రస్ట్ పౌండర్ చైర్మన్ ప్రముఖ సంఘ సేవకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్– రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగురుపితంలోని బాలాలయంలో నేడు దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది . ప్రత్యేక పూజలలో భాగంగా శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్వామివారికి మహా పూజలు నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా ఆలయ ప్రధాన పూజారి వంశీకృష్ణ మాట్లాడుతూ నేడు దత్తాత్రేయ స్వామి సాయిబాబా. సుబ్రహ్మణ్యం స్వామి. వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా మంగళవారం రోజు స్వామివారి విగ్రహాలకు ఆవు పాలు నెయ్యి తోవిగ్రహాలకు అభిషేకం హారతి నిర్వహించడం జరిగిందని. ప్రతిరోజు పూజా కార్యక్రమంలో ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తులుతీర్థ ప్రసాదాలు స్వీకరించాలని గూడూరు గురు పీఠం ప్రధాన అర్చకులు వంశీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ ఆర్ బోయిన్పల్లి శేఖర్ కె.సత్యనారాయణ గౌడ్. బ్రహ్మచారి. భానూరి గోనయ్య గౌడ్. చాకలి మల్లయ్యఆలయ నిర్మాణ మేస్త్రీలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఏబీవీపీఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ధర్నా



అక్షరవిజేత, దేవరకొండ

ఈ కార్యక్రమంలో దేవరకొండ నగర కార్యదర్శి అంకురి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్పులను విడుదల చేయాలని ఏబీవీపీ దేవరకొండ నగర కార్యదర్శి అంకూరి శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం రోజున దేవరకొండ నగరంలోని పలు కళాశాల విద్యార్థులతో భారీ ఎత్తున బిక్షాటన కార్యక్రమం మరియు బస్టాండ్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,800 కోట్లకు ఏర్పడి పెండింగ్లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ పథకాలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇంటర్మీడియట్,డిగ్రీ, పీజీ , ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థుల ఒత్తిడికి గురి చేస్తున్న యజమాన్యాలపై ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఒకవైపు రియంబర్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడవలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మోర పెట్టుకుంటున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికేట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదని, విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదని ఉన్న విద్యాలయాలను విద్యా వ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుందే తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు. సంవత్సరాల తరబడి అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ నగర సంయుక్త కార్యదర్శి మెడవోని సంతోష్, వి. కావ్య, అంజలి, నగర గర్ల్సిఇన్చార్జి అంకిత, శివాని, ధనలక్ష్మి, మల్లిక, కీర్తన నాగిళ్ల ప్రవీణ్, భరత్, భాను, ప్రవీణ్, ప్రేమ్, విక్రమ్, కన్నా,ఎస్.కె ఉమర్ ఫారుక్, ఎస్ కే ఆసిఫ్, ఎండి అష్రఫ్, రవి, హనుమంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా మండల కార్యవర్గ సమావేశం



అక్షరవిజేత ఏర్గట్ల :

ఈ రోజు భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షులు ఏలేటి నారయణరెడ్డి అధ్యక్షత వహించారు ముఖ్య అతిథి గా బెల్దారినవీన్ నియోజిక వర్గ సభ్యత్వ నమోరీదు కో కన్వినర్ హాజరయ్యారు. ముఖ్య అతిథి నవీన్ మాట్లాడుతూ ఏర్గట్ల మండల సభ్యత్వ నమోదు చేయించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.మిగలిన సభ్యత్వలు ఏమైన ఉన్నచో నవంబర్ 15 సాయంత్రం 6 గంటల లోపు పూర్తిచేయాలని కోరారు. నవంబర్ 15 తరవాత వెబ్ సైట్ బంద్ అవుతుందని తెలిపారు. 26 నవంబర్ నుండి నూతన బూత్ అద్యక్షులను ఎన్నుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో మండల ప్రదాన కార్యదర్శ బద్ధం హరీష్, దాసరి రంజీత్. ఆనందం గంగేశ్వర్, గుండ విఠల్, ప్రసాద్, క తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సమగ్ర సర్వేను పరిశీలించిన మెప్మా పీడి

అక్షరవిజేత ఏర్గట్ల :

మండలంలోని తొర్తి గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను మెప్మా పీడీ రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేపట్ల ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. సర్వే జరుగుతున్న తీరని ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటింటి వివరాలను సర్వేలో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.

## మండల పిఆర్టి యు కార్యదర్శిగా ఇమామోద్దీన్ ఎన్నిక



అక్షరవిజేత ఏర్గట్ల :

పి ఆర్ టి యు ఏర్గట్ల మండల కార్యదర్శి గా ఎంపీపీఎస్ భీమ్ నగర్ పాఠశాలలో పని చేస్తున్న ఇమామోద్దీన్ ను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరి మోహన్ రెడ్డి గంగోనే కిషన్ తెలిపారు. ఈ నియామకం చేసినందుకు గాను మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, రాజశేఖర్ హర్షం వ్యక్తం చేసారు, ఈ సందర్భంగా ఇమామోద్దీన్ మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘాన్ని బలోపేతం చేయడంలో, ఉపాధ్యాయుల సమస్య ల పరిష్కారం లో ముందుంటానని తెలిపారు.

## విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

బాసర ట్రిబుల్ ఐటిలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతి ప్రియ తల్లిదండ్రులను బిచ్కుంద మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. స్వాతి ప్రియ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు.స్వాతి ప్రియ తల్లిదండ్రులతో మాట్లాడినప్పుడు తను చాలా బాగా చదువుతుందని క్రమశిక్షణ కలిగిన అమ్మాయి అని ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిందంటే చాలా ప్రతిభ ఉన్న విద్యార్థి స్వాతి ప్రియ అని అర్థమైందని అలాంటి ఉజ్వల భవిష్యత్తు ఉన్న స్వాతి ప్రియ వ్యక్తిగత కారణాలవల్ల ఆత్మహత్య చేసుకోవడం మమ్మల్ని తీవ్రంగా కలిచి వేసిందని ఆయన అన్నారు.విద్యార్థులు ఎవరైనా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రతిదానికి ఆత్మహత్య సమాధానం కాదని మీపై ఆశలు పెంచుకున్న మీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల నమ్మకాన్ని కలల్ని ఆశయాలని అర్ధాంతరంగా ఆత్మహత్య చేసుకుని వారికి కడుపుకోతను మిగిల్చొద్దని ఆయన అన్నారు. పరామర్శించిన వారిలో ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఇర్ఫాన్, సాయికిరణ్, హరీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షర విజేత వర్ధన్నపేట

:భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యం చాటుకున్నారు ఇల్లంద గ్రామ యువకులు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సుంకరి శ్రీనివాస్ కుటుంబా నికి మంగళవారం వైద్య ఖర్చుల నిమిత్తం 25000 ఆర్థిక సహాయం అందజేశారు.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచేందుకు 2010–11 పదవ తరగతి నరేంద్ర పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తన స్నేహితుడు సుంకరి ప్రశాంత్ తండ్రి శ్రీనివాస్ చికిత్స కోసం రూ.25000 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సుంకరి నాగరాజు, బొమ్మరబోయిన బాలకృష్ణ,ఎలుక రాకేష పాల్గొన్నారు.

## నేడే వర్ధన్నపేట ఏఎంసి పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



అక్షర విజేత వర్ధన్నపేట

వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఇటీవలే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయగా నేడు పాలక వర్గం చైర్మన్ నరుకుడు వెంకటయ్య తోపాటు వైస్ చైర్మన్, సభ్యులు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,రాష్ట్ర ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వర్ధన్నపేట,రాయపర్తి ఐనవోలు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.